17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 6 ఫిబ్రవరి 2024 : పేజీలు 11





## కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లవేళలా

# రుణపడి ఉంటా

### నన్ను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు ఈ కృతజ్ఞత యాత్ర : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : నన్ను గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. సోమవారం 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్, మధుసూదన్ రెడ్డి నగర్, ద్వారకా నగర్ కాలనీలలో కుత్బుల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కే.ఎం.గౌరిష్ తో కలిసి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పర్యటిస్తూ కాలనీవాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధిని గుర్తించి మా ప్రజా ప్రతినిధిగా మీరే ఉండాలంటూ ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు ఈ కృాఎతజ్ఞత యాత్ర చేపడుతున్నానని ఎంత చేసిన కుత్బుల్లాపూర్ ప్రజల రుణం తీర్చుకోలేనన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, సురేందర్ రెడ్డి, నజీర్, వెంకటేష్, అజయ్, రాజు, రమణా రెడ్డి, రమేష్, మాణిక్య నగర్ వాసులు అధ్యక్షులు బి. మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ మధు, నాగరాజు,

మిగతా 2లో

### మూడు పార్టీలకు కీలకం

## సికింద్రాబాద్ ఎంపీ సీటు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సికింద్రాబాద్ లోక్‌సభ నుండి ఎన్నికైన కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రిగా ఎదిగారు.అంతేగాక రాష్ట్ర బీజేపీ అధ్యక్షునిగా పగ్గాలు చేతిలో ఉన్నాయి. ముషీరాబాద్ నియోజకవర్గపరిధిలో ఉండే సీనియర్ బీజేపీ నేత బండారు దత్తాత్రేయ హర్యానా గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.గతంలో ఎంపీగా ఈనియోజకవర్గంలో విజయం సాధించారు.ఓబీసీ జాతీయ అధ్యక్షునిగా,రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. గతంలో ఎమ్మెల్యేగా సేవలు అందించారు.గట్టి పట్టు ఉన్న ఈ నియోజకవర్గంలో బీజేపీ తిరిగి జెండా ఎగురవేయాలని చూస్తుంది. కానీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నగరంలో బీఆర్ఎస్ ఈ పరిధిలో ఎమ్మెల్యే సీట్లను గెల్చుకుని తిరుగులేని సంస్థాగత బలంతో పటిష్టంగా ఉంది.గతంలో ఈ ఎంపీ నియోజకవర్గం

మిగతా 2లో

### ఈవిఎంలను పరిశీలించిన

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ : రానున్న పార్లమెంట్ ఏన్నికల దృష్ట్యా నిర్వహణకు అవసరమైన ఏలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను సోమవారం చాదర్‌ఘాట్‌లోని విక్టరీ ప్లే గ్రౌండ్‌లోని గోడౌన్‌లో భద్రపరిచిన ఈ.వి.ఎం.,వి.వి.ప్యాట్స్,' ఎ.యు.బి.యు.లను హైదరాబాద్ జిల్లా ఉప ఏన్నికల అధికారి,

మిగతా 2లో

### ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను

## నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలి

### జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను నిర్ణీత కాల వ్యవధి లోపరిష్కరించాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్ రోస్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వ్యక్తిగత, సామాజిక విన్నపాలను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు.నేడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి పరిధిలో 188 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఫోన్ ఇన్ కార్యక్రమంలో 18 కాల్స్ స్వీకరించడం జరిగింది. ప్రజల నుండి ఆయా సమస్యలపై వచ్చిన విన్నపాలను ఎన్ని రోజుల్లో పరిష్కారం అవుతుందో అర్జీదారునికి లిఖిత పూర్వకంగా తెలియజేయాలని అదే సమస్య పై తిరిగి ఆర్జీ సమర్పించిన పక్షంలో సంబంధిత అధికారులను ఉపేక్షించేది లేదని కమిషన్ హెచ్చరించారు. సర్కిల్, జోనల్ స్థాయిలో కూడా ప్రజావాణి జరుగుతున్నందున వ్యయప్రయాసలకుగురై హెడ్ ఆఫీస్‌కు

మిగతా 2లో

# సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలి

### కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : స్థానికంగా చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రామాణాలు పాటించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, అభివృాఎద్ధి పనులు కొనసాగించాలని, ఇందుకు ప్రజలు కూడా సహకరించాలని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీలోని గాగిల్లాపూర్ 1వార్డులోని జగన్ వెంచర్ లో రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావు, స్థానిక కౌన్సిలర్ కుంటి అరుణ నాగరాజులతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృాఎద్ధికి ఎల్లవేలలా కృాఎషి చేస్తానని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. కాలనీలో పర్యటించి కాలనీ సభ్యులు, స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భారత్ కుమార్, సీనియర్ నాయకులు మురళి యాదవ్, ఎక్స్ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, నాయకులు మొర అశోక్, లక్ష్మణ, కోటేశ్వర్ రావు, గణేష్, జ్ఞానేశ్వర్, ఏ శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటా



**మొదటి పేజి తరువాయి :**

ప్రధాన కార్యదర్శి ఎండి. ఖలీల్ బాషా, కాలనీ సీనియర్ నాయకులు రామేశ్వర్ రెడ్డి, రఘునాథరెడ్డి, నారాయణరెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు సురేష్, బాల్రాజ్, వెంకటేష్ గుప్తా, నారాయణరెడ్డి, దామోదర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి నగర్ వాసులు అధ్యక్షులు కె.నాగన్న, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి మధు, కాలనీవాసులు కుమారస్వామి, రఘుమా రెడ్డి, ఎన్వీఎస్ మోహన్ కుమార్, రమేష్, ద్వారకా నగర్ వాసులు శ్రీనాథ్, సాయిలు, అంజిరెడ్డి, జంగయ్య, మల్లేష్ యాదవ్, కళ్ళెం శ్రీనివాస్, కృాఎష్ణ, వెంకట్ రెడ్డి, నరసింహ, మల్లారెడ్డి, నార్లకంటి బాలయ్య, అక్బర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఐపిఎం ఉద్యోగి సత్యనారాయణ గౌడ్‌కు మద్దతుగా టీఎన్‌జీవో ఉద్యోగ నేతలు ఆందోళన



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఏపీఎన్జీవోస్ ఆధీనంలో ఉన్న గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ కోసం కొట్లాడిన టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ సత్యనారాయణ గౌడ్ పై కావాలనే కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని టీఎన్జీవోస్ ఉద్యోగులు అన్నారు. సత్యనారాయణ గౌడ్ పై వచ్చిన ఆరోపణలకు నిరసనగా టీఎన్జీవోస్ ఉద్యోగులు నారాయణగూడలోని ఇనిస్ట్యూట్ ఆఫ్ ప్రీమెంటివ్ మెడిసిన్ (ఐపీఎం) కార్యాలయంలో ఆందోళనకు దిగారు. అనంతరం ఆరోపణలు చేసిన ఉద్యోగిపై ఐపీఎం డైరెక్టర్ శివలీల కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రాంత ఉద్యోగుల పక్షాన గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ కోసం తాను పోరాటం చేసి , ఉద్యోగుల పేరిట సొసైటీ ఏర్పాటు చేశానన్నారు. అయితే తన సొసైటీ లో మెంబర్ షిప్ ఇవ్వనందుకు మహేష్ అనే ఉద్యోగి తనపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తాను ఉద్యోగం చేయకుండా గత 10 ఏళ్లుగా జీతాలు తీసుకుంటున్నానని అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. తనపై ఈ విధమైన ఆరోపణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

సత్యనారాయణ గౌడ్‌పై వచ్చిన ఆరోపణలు అవాస్త వం... కావాలని దుష్ప్ర చారం చేస్తున్న వారిపై శాఖ పరమైన చర్యలు తీసు కుంటాం.



శివ లీల, ఐపిఎం డైరెక్టర్

## ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలి

**మొదటి పేజి తరువాయి :**రావద్దని ప్రజలను కోరారు. సర్కిల్ జోనల్ స్థాయిలో సమస్య పరిష్కారం జరగని వారు మాత్రమే ఇక్కడికి రావాలని కమిషనర్ కోరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో అప్ లోడ్ చేసి మెసేజ్ అర్జీదారుని తో పాటుగా సంబంధిత శాఖ హెచ్.ఓ.డి కి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని మేయర్ తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో అధికారులు ఎన్ని పరిష్కారం చేశారో నివేదిక తో తిరిగి ప్రజావాణికి హాజరయ్యే విధంగా క్షేత్ర స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని మేయర్ కమిషనర్ ను కోరారు. పరిష్కరించిన నివేదిక ను శనివారం లోపు తనకు అందజేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు.

## ఈవిఎంలను పరిశీలించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**మొదటి పేజి తరువాయి :**

జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఈ రోజు మొదటి విడత తనిఖీ సందరగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో పారదర్శకంగా ప్రక్రియ జరుగుతుందని, అందుకోసం నిర్వహిస్తున్న ఏర్పాట్లను కలెక్టరు పరిశీలించడం జరిగిందన్నారు. వి.వి.ప్యాట్స్, సి.యూ.బి.యు. సంబంధిత వాటి గురించి ఈ.సి.ఐ.ఎల్. ఇంజనీర్లను అడిగితెలుసుకున్నారు.

# కంటోన్మెంట్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు

**• పట్టింపులేని బోర్డు ఇంజనీర్లు • అక్రమ నిర్మాణపై చర్యలు తీసుకోవాలి**



సికింద్రాబాద్, మేజర్ న్యూస్:కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో అక్రమ కట్టడాలు వుట్టగొడుగుల్లా వుట్టుకొస్తున్నాయి.ఆరవ వార్డు పరిధిలోని జువుటర్ కాలనీ లో కంటోన్మెంట్ బోర్డ్ అనుమతులకు మించి అక్రమ నిర్మాణం జరుగుతుంది. అనుమతులు లేకుండా ఎదేచ్ఛగ అక్రమ నిర్మాణం జరుగుతుంది.ఇంతా జరుగుతున్నా కంటోన్మెంట్ బోర్డ్ ఇంజనీర్లు పట్టి పట్టినట్టుగా వ్యవహరిస్తూ చర్యలకు వెనకాడుతున్నారు.నిర్మాణం చేస్తున్న యజమానులు నా భవనాన్ని ఎవరు ఏం చేయలేరు ... ఎవరెవరికి ఏమి ఎవ్వలో వారి వాటా ఇచ్చేశానిని భహిరంగనేవచెప్పడం గమనార్హం.నిరుపేదలు, పేదలు 40,50 గజాలలో ఇల్లు నిర్మిస్తే చర్యలు తీసుకునే అధికారులు ....బోయిన్పల్లి మార్కెట్ వెళ్లే ప్రధాన రహదారిపై ఇంత పెద్ద అక్రమ నిర్మాణం జరుగుతుంటే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కంటోన్మెంట్ బోర్డ్ ఉన్నతాధికారులు ఇంజనీర్లు స్పందించి ఈ అక్రమ నిర్మలంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు




### మూడు పార్టీలకు కీలకం

# సికింద్రాబాద్ ఎంపీ సీటు

**మొదటిపేజీ తరువాయి...**

నుండి గెలుపొందిన కాంగ్రెస్‌నేత అంజన్‌కుమార్ యాదవ్ ఇటీవల ఎమ్మెల్యే బరిలో ఉండి ఓటమి చవిచూసాడు.ఐతే ఈ ముగ్గురి వారసులే సికింద్రాబాద్‌లో గెలుపు కోసం సిద్దమవుతున్నారని పార్టీశ్రేణులుపేర్కొంటున్నాయి.బీజేపీ సంస్థాగత సమావేశాలతోనూ,కాంగ్రెస్ ఎంపీ ఆశావహుల జాబితాతోనూ, బీఆర్ఎస్ సంస్థాగతసమావేశాలతోనూ పార్టీశ్రేణులతో అందుబాటులో ఉండటం విశేషం.రాష్ట్రంలో తాజాగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.ఎంపీఎన్నికల్లో మాదే విజయమని బీజేపీ,దెబ్బతిన్నపులిలా బీఆర్ఎస్ ప్రతీకారంతోనూ ఉన్నాయి.ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు బీ –టీమ్‌గా బీజేపీ ఉన్నదంటూ కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరించి విజయం సాధించింది. ఓటర్లూ అదే నమ్మినట్లుగా ఉండటంతో కాంగ్రెస్‌కు అనుకూలించిందని చెప్పవచ్చు.ఓటర్లు ఈ ఆలోచనలోనే ఉన్నప్పుడు పోటీ కాంగ్రెస్‌కు బీజేపీకి మధ్యనే ఉండాలి.కానీ ఉత్తరాదిలో ఉన్నట్లు దక్షిణాదిలో బీజేపీ అంతగా తనప్రభావాన్ని చూపుతుందా?లేదా అనేది అనుమానమే.మరి పోటీ బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌కు మధ్యనే ఉండే అవకాశం ఉంది అని రాజకీయ విశ్లేసకులు అంచనా వేస్తున్నారు.నగరంలో కాంగ్రెస్ ఎదురుగాలికి నిలిచి గెలిచిన బీఆర్ఎస్ ను ఓడించడం కాంగ్రెస్‌కు తలకుమించిన భారమే.కానీ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కావడం లాభించే విషయమే అని చెప్పవచ్చు. సికింద్రాబాద్ లోక్‌సభ లో గెలుపు ఏనేతకైనా అంతా తేలికైన అంశం కాదనేది స్పష్టం.రాష్ట్రంలో మొత్తం 17 ఎంపీ స్థానాల్లో ఈసారి మూడుపార్టీలు సమానంగా పంచుకుంటాయా లేక విజయం ఏకపక్షమా? ..వేచి చూడాల్సిందే!

# ఘనంగా జననేత రామన్ గౌడ్ జన్మదిన వేడుకలు

## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్. రమణ




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జనహృదయనేత గడ్డం రామన్ గౌడ్ జన్మదిన వేడుకలు హిమాయత్ నగర్ లో వివిధ పార్టీలు, వ్యాపారస్తులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు ,సన్నిహితుల సమక్షంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం ఎంఏ గార్డెన్ లో జరిగిన ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎల్ రమణ ముఖ్య అతిథిగా పాల్గొని రామన్ గౌడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రామన్ గౌడ్ రాజకీయ జీవితం నేటి యువతరానికి ఆదర్శప్రాయం అన్నారు. విద్యార్థి నాయకునిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, నేడు హిమాయత్ నగర్ డివిజన్ కి తన సతీమణి గడ్డం మహాలక్ష్మి నీ కార్పొరేటర్ గా తీర్చిదిద్దిన ప్రజా నాయకుడు అన్నారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో పదవులను అలంకరించి తనకు సాటి లేరని నిరూపించుకున్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ , ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన జననాయకుడు రామన్ గౌడ్ అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో పిలిస్తే పలికే నాయకుడుగా గుర్తింపు పొందడం గొప్ప విశేషమని అన్నారు. వందల మంది అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు జరువు కోవడం రాజకీయ నాయకుడిగా రామనున్నకే సాధ్యమని కొనియాడారు. జననేత రామన్ గౌడ్ మాట్లాడుతూ. .. ఎంతోమంది పెద్దల దీవెనలు, ప్రజల ఆశీస్సులతో తాను ఈ స్థాయికి ఎదిగానని చెప్పారు. తనకు ప్రజాసేవ తప్ప మరో వ్యాపకాలు లేవని చమర్చిన కళ్ళతో పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తే, తనకు కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనని అభివర్ణించారు. ప్రతిరోజు డివిజన్లోని ప్రతి గల్లీ, ప్రతిబస్తీ తిరగనిదే తనకు రాత్రి నిద్ర పట్టదని అన్నారు. అభిమానుల కోరిక మేరకు తన జన్మదిన వేడుకలను వుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు ,యువ నేతల సమక్షంలో జరువుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం మిత్రులు తెచ్చిన కేకును రామన్ గౌడ్ కట్ చేసి అందరికీ పేరుపేరునా అందజేశారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ గా డివిజన్లో చేసిన అభివృఎద్ధి పనులను డిజిటల్ స్క్రీన్ పై వేసి అందరూ తిలకించే విధంగా ఏర్పాటు చేశారు. తన రాజకీయ జీవితంలో జరిగిన మైలురాళ్లను ఈ సందర్భంగా స్క్రీన్ పై వివరించారు . ఈ వేడుకలకు హాజరైన వివిధ రంగాల ప్రముఖులు రామన్ గౌడ్ దంపతులకు పూల బొకేలు , సాలువలతో సత్కరించి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. చివరగా వేడుకల్లో టపాసులను కాల్చి, రామన్ గౌడ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ అభిమానులు నినాదాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు డివిజన్ ప్రజలు ప్రజా నాయకుడు రామన్ గౌడు తో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు.

# 'తెలంగాణ తల్లి' మార్పు సరికాదు



తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నిచ్చిన 'తెలంగాణ తల్లి ' మార్పుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేయడంపై పలు విశ్వబ్రాహ్మణ సంఘాలు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసాయి. రవ్వలకొండ విశ్వబ్రాహ్మణ వేదిక ప్రధానకార్యదర్శి మంగళాపురపు వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ తల్లి రూపాన్ని మార్చేందుకు సీఎం తీసుకున్న ప్రకటనను వెనక్కితీసుకోవాలని సూచించారు. ఉద్యమకవి అందెశ్రీ కలం నుండి జాలువారిన 'జయజయహే తెలంగాణ'- ఉద్యమగీతాన్ని రాష్ట్రగీతంగా ప్రకటించిన ప్రభుత్వం ఉద్యమ సమయంలో ,రాష్ట్ర అవతరణ అనంతరం పదేళ్ళ కాలంలో పూజలు అందుకుని ,ప్రజల హృదయాల్లో బలమైన ముద్రవేసుకున్న తెలంగాణ తల్లి రూపాన్ని మార్చాలనుకోవడం సరికాదని ఆయన ఆరోపించారు. అందెశ్రీకి ఇచ్చిన అపురూపమైన గౌరవంపట్ల తాము హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. తెలంగాన తల్లి రూపశిల్పిగా బైరోజు వెంకట రమణాచారి కీర్తిని తగ్గించవద్దని సూచించారు. ఆచార్యఫౌండేషన్ టీఎన్ విద్యాసాగర్,ఎరుక ,కవ పుష్పగిరి తదితరులు 'తెలంగాణ తల్లి'రూపం మార్పుపై ఆందోళన వ్యక్తం చేసారు.

**-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# ఛలో అయోధ్య



ముషీరాబాద్/మేజర్ న్యూస్ - అయోధ్య శ్రీ రామ మందిర దర్శనం కొరకు బిజెపి కేంద్ర ప్రభుత్వం శ్రీ రామ భక్తులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆస్థా ట్రైన్ 2024సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి బయలుదేరింది. గాంధీనగర్ డివిజన్ నుండి పెద్దయెత్తున బిజెపి నాయకులు,భక్తులు అయోధ్యకు తరలి వెళ్ళారు వారినీ బిజెపి నగర యువ నాయకులు వినయ్ కుమార్ డివిజన్ అధ్యక్షులు రత్న సాయి చంద్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రమేశ్ రామ్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద క్షేమంగా వెల్లి రామ్ లల్లా ను దర్శనం చేసుకొని వచ్చేందుకు వీడ్కోలు పలికారు. వెళ్ళిన వారిలిబిజెపి సీనియర్ నాయకులు ఆనంద్ ( నందు) దామోదర్,శ్రీకాంత్,బాలకృష్ణ, ఆకుల సురేందర్,నర్సింహ, భారత్,యాదగిరి, సాయి కుమార్, గిరిబాబు, సాయి కృష్ణ యాదవ్ మరియు పలువురు నాయకులు డివిజన్ ప్రజలు ఉన్నారు

## ఈ నెల 20వ తేదీ నుంచి అయోధ్యలో బాస్ తరపున

# అన్నదాన-అల్పాహారం-తాగునీటి పంపిణీ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అయోధ్యలోని హనుమాన్ ఘడ్‌వద్ద భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదినుంచి మార్చి,2వ తేదివరకు ప్రతి రోజు భక్తులకు అన్నదానం, అల్పాహారం-తాగునీటి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి విజయ్‌భాస్కర్, కోశాధికారి ఎం.రాకేష్‌లు తెలిపారు. ఈ మేరకు సోమవారం అబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ రాష్ట్ర సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో అన్నదాన బ్రోచర్,వెబ్‌సైట్‌ను వి.హెచ్.పి. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరి యాదిరెడ్డి, సాస్ ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రెటర నాయినీ బుచ్చిరెడ్డి, బాస్ సలహాదారులు దేవర రాజేశ్వర్,వేంకటేశం గుప్తాల చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశం వ్యాప్తంగా అయోధ్యలోని బాల రాముడిని తిలకించేందుకు లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నందున,వారికి బాస్ సంస్థ తరపున తమవంతు అన్నదానం చేయడానికి ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు. ఇప్పటికే బాస్ తరపున శబరిమలైలోని నీలక్కల్‌వద్ద అన్నదానం,ఉస్మానియా ఆసుపత్రిలో రోగులకు తాగునీటి పంపిణీ,గోశాల నిర్వహణ,అనాధ పిల్లలకు ఆశ్రమం వంటి సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వారు చెప్పారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొనేవారు పూర్తి వివరాలకు ఫోన్ 9848083375అనే నెంబర్‌ను సంప్రదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్, నాగరాజు గౌడ్, వేంకటేశం,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM- XIV ADDITIONAL METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: HAYATHANAGAR

O.S.NO. 32 OF 2024

BETWEEN:

MUTHYALA CHANDRASHEKAR And others ... PLAINTIFFS

AND

THE TAHSILDAR Hayathnagar Mandal And another ...DEFENDANTS

To

All Concerned

NOTICE

The Plaintiffs herein had filed the above suit for Declaration, declaring the Plaintiffs as the LEGAL HEIRS of deceased Muthyala Laxmaiah @ Laxmaiah in respect of premises bearing No.4-7-75/C (Part), No.4-7-75/D (Part) and 4-7-75/E (part) in Ground Floor total admeasuring 30'x 20' in total 600 sft with undivided share of land admeasuring 13.32 sq.yds or 11.13 sq.mts out of 412.11 sq.yds in Block No.6 in Sy.Nos.3, 4 and 307, situated at Bagh Hayathnagar Village, Hayathnagar Mandal, Ranga Reddy District (boundaries for 413.11 sq.yds) North: National Highway, South: Part of Same Block (Open Space), East: Neighbuors Plot and West: Plot of Balaiah & Bikshapathi (boundaries for rooms) North: National Highway, South: Room No.4-7-75/C Part, 4-7-75/D Part and 4-7-75/E Part, East: Room No.4-7-75/B Part and West: Stair Case. The Hon'ble Court was pleased to order notice by way of publication for your appearance in the said suit and the matter is posted on 19.02.2024 at 10.30 a.m. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

Hence, this Notice.

[BY ORDER OF THE COURT]

Sd/- **MALURU MALLESH,** Advocate

H.No.3-7-62/3/72, Seven Hills Colony,

Mansoorabad, Hyderabad-500068



2024 ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మిక కర్షక గ్రామీణ సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో ఎపిరాకు మైనింగ్ ఇండియా కంపెనీ వద్ద సంతకాల సేకరణలో సిఐటియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చుక్కా రాములు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాలడుగు భాస్కర్ జిల్లా కార్యదర్శి జే. చంద్రశేఖర్, చర్లపల్లి ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసులు ఎపిరాక్ జనరల్ సెక్రెటరీ బి వి సత్యనారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ వీరయ్య, శివప్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.డి. రసూల్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కృష్ణాదిశేషు పెంటపాటి

## శాలువాతో సత్కరించి వాస్తు పుస్తకం బహుకరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃత్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు కృష్ణాదిశేషు పెంటపాటి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. త్రిపుర గవర్నర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నల్లును రాజ్‌భవన్‌లో కలసిన పెంటపాటి శాలువాతో సత్కరించి వాస్తు పుస్తకం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత ప్రతి ఒక్కరు తమకు చేతనైనంతలో సమాజానికి సేవలు అందించాలని ఈ సందర్భంగా గవర్నర్ సూచించినట్లు కృష్ణాదిశేషు తెలిపారు. గవర్నర్‌ను కలిసిన వారిలో లక్ష్మీకాంతం, విశ్రాంత ఐ.ఏ.ఎస్ అధికారి డా. ఎమ్.ఎస్ రాజు, విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్ సి.ఈ.ఓ సత్యవోలు రాంబాబు ఉన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్



నాచారం, మేజర్‌న్యూస్ : భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్. నాచారం డివిజన్ పరిధిలోని విఎస్‌టి కాలనీలో 10 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు విఎస్‌టి కాలనీలో భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి 10 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పనులు వేగంగా జరుగుతున్నాయని పనులు పూర్తి అయిన వెంటనే రోడ్లను కూడా పూర్తి చేస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్, నాయకులు కట్ట బుచ్చన్నగౌడ్, సుగుణాకర్‌రావు, వాసు, సివరేజ్ సూపర్‌వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో క్షేత్రస్థాయిలో పాదయాత్ర చేసి సమస్యలు పరిష్కరిస్తా

## ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఫతేనగర్ డివిజన్లో ప్రతి కాలనీ బస్తీలలో క్షేత్రస్థాయిలో పాదయాత్ర చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పేర్కొన్నారు. ఫతేనగర్ డివిజన్ ఇందిరాగాంధీపురం లో ఇటీవల రు.30 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్డు ను స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జిహెచ్ఎంసి ఏఈ పవన్ తోకలసి సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో ఫతేనగర్ డివిజన్ కేంద్రాన్ని వేగంగా అభివృద్ధి పదంలో దూసుకుపోతుందన్నారు. అదేవిధంగా ఫతేనగర్ డివిజన్ లో కొన్ని సంవత్సరాలుగా కాని పనులను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే బిఆర్ఎస్ పార్టీ హయాంలో పరిష్కారానికి నోచుకున్నాయని గుర్తుచేశారు. అందులో భాగంగానే ట్రాఫిక్ నియంత్రణకు బాలానగర్ లో ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించామని తెలిపారు. బస్తిలలో రోడ్లు డ్రైనేజీ పనులను పూర్తి చేశామని తెలిపారు. అదేవిధంగా ఇప్పటికీ పెండింగ్ లో ఉన్న పనులను సైతం త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ సతీష్ గౌడ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కుతాడి రాములు, ఫతే నగర్ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, ఇమ్రాన్,అఫ్జల్, ఉదయ్, నిస్సార్, అన్వర్, సంతోష్, సలీం భాయ్, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల పరిరక్షణ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు : జగదీశ్వర్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ (చెరువు)ను స్థానిక నాయకులు,ప్రజలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు, చెరువుల అన్యాక్రాంతం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా స్పష్టమైన అవగాహన ఉందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రతి డివిజన్ అభివృద్ధే ద్యేయంగా ప్రతి అడుగు ముందుకు వేస్తాం అని తెలిపారు. ఎల్లమ్మబండ చెరువులో చేపట్టాల్సిన సుందరీకరణ పనులను, చేపట్టిన పనులను ఇరిగేషన్ అధికారులునాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, గఫూర్,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, శశి, రవి, రాజా, సయ్యద్, రామచంద్ర, శ్రీను, సంగమేష్, సయ్యద్ గోవింద్, హరినాథ్ గౌడ్, ఎం.ఆర్.కె రెడ్డి, శంకర్, శ్రవణ్, భాను, శిరీష సత్తుర్, శ్రీదేవి, విజయ, కానక దుర్గ తదితరులు పాల్గొన్నారు..



# బీఆర్ఎస్ సంఘీభావం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ – ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ లోని స్వామి వివేకానంద నగర్ లో నివాసం ఉంటున్న వారి ఇండ్లను కూల్చివేయడంతో వారు నిరసన దీక్ష ఏర్పాటు చేసుకున్నారు వారికి సంఘీభావం తెలియచేసిన భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు ముడారపు రాకేష్ కుమార్,ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్,ఆకుల శ్రీనివాస్, వున్న సత్యనారాయణ,ఎం వి అశోక్ కుమార్,వడ్డేపల్లి దినేష్,ఎర్రం శ్రీనివాస్ గుప్త,ఎంబి కృష్ణ, ముక్కపల్లి శ్రవణ్ కుమార్,సాయి చాణక్య రెడ్డి, నితిన్,సాయి, తదితరులు పాల్గొన్నారు

# నివాళి



వట్టి కోట ఆళ్వారు స్వామి వర్ధంతి సందర్భంగా సిటీ గ్రంధాలయ సంస్థ కార్యదర్శి పద్మజ పూలమాల వేసి నివాళులు అర్పించారు

**– ముషీరాబాద్ / మేజర్ న్యూస్**

# భారతదేశంలో హైదరాబాద్‌లో మొదటి గ్రీన్ స్కిల్స్ అకాడమీ



హైదరాబాద్,మేజర్ న్యూస్ : భారతదేశంలో మొదటి గ్రీన్ స్కిల్స్ అకాడమీని హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు 1యం1బి ఫౌండేషన్ (వన్ మిలియన్ వన్ బిలియన్)తో తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ విభాగం అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేసింది. లంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని కళాశాల యువతలో గ్రీన్ స్కిల్స్ను పెంపొందించటం మరియు తెలంగాణ నుండి 1 మిలియన్ యువతకు 2030 నాటికి శిక్షణ ఇవ్వడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. అలాగే వీరిలో నుండి టాప్ 10 యువతను, న్యూయార్క్లోని ఐక్యరాజ్యసమితిలో ప్రతి సంవత్సరం 1యం1బి నిర్వహించే వార్షిక సమ్మిట్లో తమ స్కిల్స్ ను ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తారు.

## కాలనీల వాసులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### బస్తీ దవఖాన సందర్శనలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ ఆయుష్మాన్ మందిర్ బస్తీ దవఖానలో నేషనల్ క్వాలిటీ ఏసోరెన్స్ స్టాండింగ్ కమిటి వారు నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, సెంట్రల్ టీం డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ శ్వేత పాల్గొని వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్బంగా కార్పోరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు దవఖానకు వచ్చే వారికి మంచి పలకరింపుతో వైద్య సేవలు అందించాలని సూచించారు. దీంతో పాటు దవఖానాలో ఉన్న వైద్య సౌకర్యాలు, వైద్య పరికరాలు, వైద్య పరీక్షల విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న మందుల సరఫరా సక్రమంగా ఉందా లేదా అనే విషయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిఓడిటి డా. అనిత, డా. వినోద్, డా. దరణికుమార్, డా. సత్యప్ర కాష్, డా. మనీషా, ఇన్‌చార్జ్ వెంకట్‌రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్‌ఖానాలోని మహాదేవ్ మందిర్ వద్ద అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలంటూ ప్రజావాణిలో ఫిర్యాదు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బేగంబజార్ ఫీల్‌ఖానాలోని మహదేవ్ మందిరంవద్ద అక్రమంగా నిర్మాణాలను చేపడుతున్నారని,వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలంటూ సోమవారం బల్దియా కమీషనర్ కార్యాలయంలో బజరంగ్ సేనా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు బల్దియా మేయర్‌కు,బల్దియా కమీషనర్‌కు,సిటీ చీఫ్ ప్లానర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## మియాపూర్ ఎంఏ నగర్‌లో
# పర్యటించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ లో ప్రతి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.సోమవారం డివిజన్ పరిధిలోని ఎంఏ నగర్ కాలనీలోని పలు సమస్యల పరిష్కారానికి, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై పలు శాఖల సంబంధిత అధికారులు స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,కాలనీలలో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే మంజీర వాటర్ లైన్ ,భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను వెంటనే చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు.మియాపూర్ డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సునీత, వర్క్ ఇన్స్పెక్టర్స్ నవీన్, లింగయ్య,స్థానిక నాయకులు రవి గౌడ్, రాజు గౌడ్, విజయ్ ముదిరాజ్, శివ ముదిరాజ్, జంగం మల్లేష్, రాములు, నారాయణ, రాజు, నర్సింహులు గౌడ్, ప్రబు, అల్లావుద్దీన్, సంతోష్, అవినాష్, చిరు , కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో క్రిస్టియన్లకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

### తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ సాధనలో ఉద్యమించిన క్రిస్టియన్లకు నూతన రాష్ట్రంలో గుర్తింపు లేకపోవడం బాధాకరమని తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ చైర్మన్ జిలుకర రవికుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్లోని ప్రెస్ క్లబ్లో క్రిస్టియన్ జేఏసీ నేతలతో కలిసి రాష్ట్ర సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వందలాది మంది క్రిస్టియన్ సోదరీ, సోదరీమణులు పాల్గొన్నారు .వీరిని ఉద్దేశించి చైర్మన్ పాస్టర్ జిలకర రవికుమార్ మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం క్రిస్టియన్లకు మొండి చేయి చూపించిందని ఆవేదన చెందారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో క్రిస్టియన్ వర్గాల ఓట్లు కీలకపాత్ర పోషించాయని చెప్పారు. రాష్ట్రంలో క్రిస్టియన్ల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం తమ11 డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. తెలంగాణలో క్రిస్టియన్లకు ప్రత్యేక చట్టం తేవాలని, ప్రతి జిల్లాలో క్రిస్టియన్ భవనాలు నిర్మించాలని, ఉద్యమంలో పాల్గొన్న క్రిస్టియన్ జేఏసీ సహోదరులకు ఇంటి స్థలం తో పాటు రుణం అందించాలని కోరారు. పాస్టర్లకు ప్రభుత్వం ప్రతినెల వేతనం చెల్లించడం తోపాటు ఉద్యమంలో పాల్గొన్న క్రిస్టియన్ లకు ప్రతినెల పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పిల్లలకు హాస్టల్ తో కూడిన ఉచిత విద్య అందించడంతోపాటు క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్, డైరెక్టర్ పోస్టులను తెలంగాణ క్రిస్టియన్ జేఏసీకి ఇవ్వాలని చెప్పారు. చర్చిల నిర్మాణానికి ప్రభుత్వ భూమిని కేటాయించి, మత స్వేచ్ఛను పరిరక్షించి మత హింస నిరోధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో కూచిపూడి బాబురావు ,మేకల సారయ్య ,రేవజెన్ను ఇర్నియా ,నల్ల రాధాకృష్ణ, డాక్టర్ నల్లూరి బాబురావు, మీదింటి సురేందర్ ,పాస్టర్ చెరుకూరి రత్నరాజు, పాస్టర్ కే ప్రసాద్, పాస్టర్ దాసరి శ్యామ్ రావు, పాస్టర్ కొండావురం ఆంధ్రయ ,జిలకర విశాల్ కుమార్ ,సిస్టర్ లుదియా, సిస్టర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులపై సమీక్ష సమావేశం

### కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సోమవారం కాప్రా సర్కిల్ ఇంజనీరింగ్ ఏ ఈ కీర్తి తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గతేడాది శంకుస్థాపన చేసిన తర్వాత డివిజన్ లో నెలకొన్న పెండింగ్ పనులు అయినటువంటి గాంధీ నగర్ కల్వర్టు, ఐజీ కాలనీ అప్రోచ్ రోడ్డు, సైడ్ వాల్,కుషాయిగూడ లోని రోడ్ల వంటి పనులు,కాంట్రాక్టర్లతో మాట్లాడి త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.రాబోయే బడ్జెట్ లో డివిజన్ లోని మిగతా కాలనీలో మిగిలిన రోడ్లపై అంచనాలు రూపొందించి జోనల్ కమిషనర్ కి అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,వర్క్స్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఒకేషనల్ విద్యలో అవకతవకలపై దృష్టి సారించండి

### - ప్రభుత్వానికి న్యాయవాది రాపోలు భాస్కర్ వినతి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఒకేషనల్ విద్యా విధానంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ చేపట్టి , వెంటనే అక్రమాలను సరిచేయాలని హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిధులతో రాష్ట్ర విద్యాలయాల్లో ఒకేషనల్ విద్య కొనసాగు తుందని అన్నారు. శిక్షణ సంస్థల ఎంపికలో అవకతవకలు చోటుచేసుకున్నాయని అన్నారు. అర్హత లేని సంస్థలను శిక్షణ కోసం ఎంపిక చేసి తద్వారా కోట్లాది రూపాయలు దండుకున్నారన్న ఆరోపణలు వెల్లువెతుతున్నాయని అన్నారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి అవకతవకలను సరిచేయడంతో పాటు బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఇప్పటికే నాణ్యమైన విద్య అందడం లేదన్న ఆందోళనలో ఉన్న తరుణంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

## భారతీయ నిజమైన ఆత్మ 'రాహుల్'...!

### ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షుడు ఆళ్ళరామకృష్ణ



ముషీరాబాద్,మేజర్న్యూస్ : భారతదేశ సంస్కృతివారసత్వం సర్వమానవులను కలుపుకుపోవడం,సహనం,ప్రేమను అందరికి పంచడమే లక్ష్యంగా మనుషుల మధ్య విద్వేషాలను శూన్యం చేయడం సందేశంగా రాహుల్ జోడోయాత్ర సాగుతుందని,అందరికి న్యాయాన్ని ఆశిస్తుందని ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షుడు ఆళ్ళరామకృష్ణ ఓ పత్రికాప్రకటనలో పేర్కొన్నారు.ప్రజలను నేరుగా కలవడం ద్వారా వారి ఇబ్బందులను ముఖాముఖి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. మీడియా,రాజ్యాంగ వ్యవస్థలు,చట్టసభలు మన గొంతును విన్పించనప్పుడు ఆ వ్యవస్థల వెనుక రాజకీయాలు,ప్రయోజనాలు ఉన్నప్పుడు అనివార్యంగా నేత ప్రజాసమూహాల వద్దకే వెళ్ళడం గొప్ప ఆదర్శమని అన్నారు. ప్రజలకు నాయకులకు మధ్య దూరం తగ్గడం ద్వారా ప్రజల గొంతును వినడం తద్వారా రాబోయే పాలనలో సామాజిక న్యాయం సాధ్యమన్నారు.ప్రజల దగ్గరకు వెళ్ళడం ద్వారా ,దేశమంతా తిరగడం ద్వారా విభిన్నప్రాంతాల ప్రజల ఆలోచనలను పంచుకోవడం ,వారి అవసరాలను గుర్తించడం రాహుల్ జోడో యాత్ర లక్ష్యమన్నారు.గాంధీ,నెహ్రూ, ఇందిరా ,రాజీవ్‌ల బాటలో కాంగ్రెస్‌నేత రాహుల్ దేశ ప్రజలను కాపాడుతున్నారని,నిజమైన భారతీయ ఆత్మకు సాక్ష్యంగా నేడు రాహుల్ భారత్ జోడో యాత్ర చరిత్రలో నిలుస్తుందని,కాంగ్రెస్ శ్రేణుల పటిష్టతకు కూడా ఈ యాత్ర దోహదపడుతుందని ఆళ్ళరామకృష్ణ పేర్కొన్నారు.

## గడ్డం కృష్ణమూర్తికి జీవన సాఫల్య పురస్కారం

### అవార్డు అందజేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికార భాషా సంఘం



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ గడ్డం కృష్ణమూర్తికి అరుదైన గుర్తింపు లభించింది. తెలుగు పత్రికా రంగంలో నాలుగు దశాబ్దాలుగా ఆయన అందించిన సేవలకు గాను అవార్డుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంఈ అవార్డును సోమవారంనాడు సీనియర్ జర్నలిస్ట్ గడ్డం కృష్ణమూర్తికి అందజేసింది. తెలుగు పత్రికా రంగంలో మీ సేవలు అనన్యం, అసామాన్యం, అద్భుతం, అమోఘమని ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు ఈ సందర్భంగా కొనియాడారు. ఆంధ్రప్రభతో పాటు వివిధ దిన పత్రికల్లో సుదీర్ఘకాలం పని చేసిన కృష్ణమూర్తి ప్రస్తుతం అమ్మన్యూస్ నెటవర్లో బ్యూరో చీఫ్, డిజిటల్ ఇంచార్జ్ విధులు నిర్వర్తిస్తున్నారు. కృష్ణమూర్తికి జీవన సాఫల్య పురస్కారం లభించడం పట్ల అమ్మన్యూస్ నెట్వర్క్ సీఈఓ కంది రామ చంద్రారెడ్డి అభినందనలు తెలిపారు.

## 4వ వార్షికోత్సవం జరుపుకున్న బైట్‌ఎక్సెల్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఇంజనీరింగ్ ఇనిస్టిట్యూట్లను మార్చడంపై దృష్టి సారించిన భారతదేశంలోని ప్రముఖ ఈడి టెక్ ప్లాట్ఫారమ్లలో ఒకటైన బైట్ఎక్సెల్, హైదరాబాద్లో తన 4వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. దేశవ్యాప్తంగా 22 ఇంజినీరింగ్ ఇన్స్టిట్యూట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న బైట్ఎక్స్ఎల్ ఇన్వెస్టర్లు, బిజినెస్ లీడర్లు, ఉద్యోగులు మరియు అసోసియేట్లతో సహా 200 మంది అతిథులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో, బైట్ఎక్సెల్ వ్యవస్థాపకుడు కరుణ్ తాడేపల్లి, సహ వ్యవస్థాపకుడు చరణ్ తాడేపల్లి స్ఫూర్తిదాయక ప్రసంగాలు, బైట్ఎక్స్ఎల్ ట్రివియా గేమ్లు మరియు సహకార టీమ్-బిల్డింగ్ కార్యక్రమాలతో సహా అనేక కార్యక్రమాలను నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ విద్యను పునర్నిర్మించాలనే బైట్ఎక్స్ఎల్ మిషన్కు అచంచలమైన నిబద్ధత అందించిన అత్యుత్తమ ఉద్యోగులను సత్కరించడానికి మరియు రివార్డ్ చేయడానికి ఈ సందర్భం ఒక వేదికగా ఉపయోగపడింది.

# నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోకండి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జాతీయ రహదారి భద్రతా మాహోత్సవాల సందర్భంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ వారి అద్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర సంఘం హైదరాబాద్ వారి సహకారంతో నారాయణగూడ లోని కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటి నందు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగ పి. విశ్వ ప్రసాద్, ఐపీఎస్, అదనవు కమిషనర్ ఆఫ్ పోలీస్ ( ట్రాఫిక్), హైదరాబాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... రోడ్ మీద ఎప్పుడు కూడా ఎదురు వచ్చే వాహనాన్ని పేస్ చేసుకొని నడవాలి, చాలా మందికి తెలియక తప్పులు చేస్తున్నారని అన్నారు. ప్రతి సిటిజెన్ తప్పకుండ ట్రాఫిక్ రూల్స్ రెగ్యులేషన్స్ చదవాలి అన్నారు. మొదట మనల్ని మనం కాపాడుకోవాలి, లేనిచో ఏమి సాధించలేము అన్నారు. యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఓవర్ స్పీడ్, డేంజరస్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ, సిగ్నల్ జంప్ చేస్తు నిర్లక్ష్యగ వాహనాలు నడువుతూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు అని అన్నారు. దీనితో వారి అమూల్యమైన ప్రాణములు పోగొట్టుకోని, వారి కుటుంబాలలో విషాద ఛాయలు నెల కొంటున్నాయి అని చెప్పారు. వాహనాలు అతి వేగంతో నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. రహదారులపై క్రమశిక్షణగా వ్యవహారించాలి మరియు మీ రక్షణ కు, ఇతరుల రక్షణకై వాహనాలను జాగ్రత్తగా నడపాలి అన్నారు. ముఖ్యంగా యువత దేశాభివృాఎద్ధికి ఆదర్శప్రాయంగా నిలవాలి అని చెప్పడం జరిగింది. కళాశాలలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేయరాదని, చట్ట రీత్యా నేరమని తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థులు ఈ వయసు నుంచే పట్టుదల, కృాఎషి, ఆత్మ విశ్వాసం అలవర్చుకొని వారి తల్లితండ్రులకు మరియు దేశానికి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. వారికి కలిగిన సందేహాలను కూడా వివరిం చారు. ఈ సందర్భంగా సుమారు 2000 మంది విద్యార్థులతో కేశవ్ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ నుండి నారాయణగూడ లోని శాంతి థియేటర్ వరకు ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ ట్రాఫిక్ 2,డిసిపి ఎన్ అశోక్ కుమార్ , అడిషనల్ డిసిపి ట్రాఫిక్ శ్రీ మహమ్మద్ షాకీర్ హుస్సేన్ ఈస్ట్ జోన్ ఎసిబి ఎస్ సంపత్ కుమార్ ఏసీబీ టిటిఐ బేగంపేట్ జి శంకర్రాజు నారాయణగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ హెడ్ కానిస్టేబుల్ కృాఎష్ణ, కళాశాల డైరెక్టర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ వి శాంతి, సెక్రటరీ సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ ఎల్ ప్రభాకర్ రెడ్డి, ఎల్ టి, ఎం మౌనిక, ఎల్ టి రాజ్ పురోహిత్ ఊర్మిళ, ఎన్సిసి ఎన్ వై కె ఎస్ స్టేట్ డైరెక్టర్ ఏ ఆర్ విజయ, జిల్లా యువజన అధికారి కుష్బూ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలను విస్తృత పరుస్తా

## యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; సమాజంలోని పేదలు ఆదుకునేందుకు తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలను మరింత విస్తృాఎత పరిచి ఆదుకునేందుకు కృాఎషి చేస్తానని యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. శివ మాలధారణ స్వాములకు సన్నిధానం షెడ్ నిర్మాణంకు ఆర్థిక సహాయం అందజేసినందుకుగాను వాసవి కాలనీలో నీ ఆయన నివాసంలో ఉపేందర్ రెడ్డి నీ వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శివ శక్తి సేవ సమితి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా శివ స్వాములు మాలధారణ ధరించి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఉంటున్నారు. వారికి ఉండడానికి అనువైన సన్నిధానం లేదనే విషయం తెలుకున్న చిలుక ఉపేందర్ రెడ్డి శివ స్వాములకు సన్నిధానానికి షెడ్డు నిర్మాణం, ఫ్లోరింగ్ కూడా సిద్ధం చేసి వారికి పూజలు చేసుకొని, ఉండడానికి అనుకూలంగా చేయించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ కుమార్, వెంకటేష్, జగదీశ్, బాలకృాఎష్ణ, కుమార స్వామి, మల్లేష్, సంజయ్, సైదులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా మిస్, మిసెస్ సౌత్ ఇండియా గ్రాండ్ ఫినాలే వేడుకలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్ :యువతులు, మహిళలు హొయలుపోతూ ర్యాంప్ వాక్ చేస్తూ సందడిచేశారు. వీనస్–స్టార్ లైట్ ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో మిస్, మిసెస్ సౌత్ ఇండియా గ్రాండ్ ఫినాలే వేడుకలు సోమాజీగూడలోని కత్రియాహోటల్లో ఆదివారం రాత్ర ఆద్యంతం రసవత్తరంగా జరిగాయి. యువతులతో పోటీగా మహిళలు విభిన్న డ్రస్సులతో వాక్ చేస్తూ కనువిందు చేశారు. ఈ వేడుకలకు నటుడు, మాజీ ఎంపీ మురళీమోహన్, వైఎస్ భారతిలు హాజరై వేడుకలను ప్రారంభించి పోటీల్లో పాల్గొన్న యువతులు, మహిళలను సత్కరించారు. ఒకేసారి మిస్, మిసెస్ పోటీలను సౌత్అండియా లెవెల్ లో ఏర్పాటుచేయడం మంచి పరిణామమని, వేడుకలను నాంది పలికిన నిర్వాహకులు స్టార్ట్ ఈవెంట్స్ అండ్ ఎంటర్టైన్మెంట్స్ ఎండీ జయంతి రామచంద్రన్, వీనస్ ఫిల్మ్ ఈవెంట్స్ ఎండీ జేజే కశ్యప్ లను అభినందించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా సీనియర్ జర్నలిస్ట్, సుమన్ టీవీ సీఈఓ జర్నలిస్ట్ ప్రభు, పలు అందాల పోటీల విజేతలు ఉషాప్రసాద్, ప్రియాంక సర్కార్, సోనిభట్, సుధాజైన్ లు వ్యవహరించారు. మిస్ సౌత్ ఇండియాగా సునీత, రన్నరప్ గా మహాలక్ష్మి, మిసెస్ సౌత్అండియాగా చరిత, రన్నరప్ త్రిష్మ



గెలిచారు. వారికి కిరీటాలను అందించి ఘనంగా సత్కరించారు. వేడుకల్లో ఏఆర్ఆర్ గ్రూప్, ఫార్టీసిక్స్ ఎకర్స్, ఏఆర్ఎం బ్యూటీ, ఈస్ట్రన్ సన్ ఇంజనీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పద్యనాటక ప్రదర్శన



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణరాష్ట్ర ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సౌజన్యం తో, ఎ. ఎ. టి. ఎమ్, కె. పి. హెచ్. బి. హైదరాబాద్ వార్షికోత్సవ వేడుక వైభవోపేతం గా 4.2.24, ఆదివారం, భారత్ వికాస్ పరిషత్, కుకట్పల్లి నందు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముందుగా శ్రీ కృాఎష్ణ నృాఎత్యాలయం, నాట్య గురువు జే.శ్రీ కృాఎష్ణ శిష్య బృాఎందంచే రామాయణ లోని ఘట్టాలు ప్రదర్శన, అనంతరం శ్రీ కృాఎష్ణ రాయబారం పౌరాణిక పద్యానాటకం ప్రదర్శింపబడింది. శ్రీకృాఎష్ణుని గా జి. కిషోర్ కుమార్, అర్జునునిగా జి. శ్రీనివాస్, దుర్యోధనునిగా ఎ. రాంజీ అద్భుత నటనను ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఇతర ముఖ్యభూమికలను పేరుపొందిన కళాకారులు పోషించారు. ఈ నాటకానికి సంగీతం డా. నామా చంద్రబాబు నాయుడు అందించగా. ఆహార్యం. బి. పరమేశ్వర్ సమాకుర్చగా, రంగాలంకరణ, రంగోద్దీపన రఘు అందించారు. అధిక సంఖ్యలో ఆహుతులు హాజరై కార్యక్రమం జయప్రదం చేసారు

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు నా వంతు కృషి : శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్,: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అమర జ్యోతి అసోసియేషన్ వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం తన వంతు కృాఎషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట కు చెందిన అంబేద్కర్ నగర్ కాలనీవాసులు సోమవారం శేరీ సతీష్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. స్వర్గీయ సీఎల్పీ నేత పి జనార్దన్ రెడ్డి హయాంలో మా బస్తీలో పలు అభివృాఎద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకునిగా మీరు తిరిగి సేవలందిస్తారని ఆశిస్తూ మా అంబేద్కర్ అమర జ్యోతి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిలువెత్తన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, అమ్మవారి గుడికి సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు ఆలయం చుట్టూ గ్రిల్ ఫెన్సింగ్, రెండు కమాన్ లు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమర జ్యోతి అసోసియేషన్ కమిటీ సభ్యులు పి కృాఎష్ణ, డాకయ్య, సాయి, కే నర్సింగరావు, జె సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా ఉదయ్ కిరణ్ కుమార్



నాచారం, మేజర్న్యూస్ : కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యద ర్శిగా ఉదయ్ కిరణ్ కుమార్ . కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజక వర్గం ఇంఛార్జీ పరమేశ్వర్రెడ్డి ఆదేశాల మేరకు మీర్పేట్– హెచ్బీ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా రాయిని ఉదయ్ కిరణ్ కుమార్ను ఎన్నుకొవండం జరిగింది. రాయిని ఉదయ్ కిరణ్ కుమార్కి నియామక పత్రం అందజేసిన డివిజన్ అధ్యక్షులు పోలెపాక అంజయ్య, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్రెడ్డి. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ కుమార్ మాట్లాడుతు డివిజన్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్ధి గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు.

# షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు తెలిపిన చున్నూ పాషా

కూకట్ పల్లి మేజర్ న్యూస్,: తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనార్టీ అఫైర్స్ సలహాదారులు షబ్బీర్ అలీని మూసా పేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా ఆధ్వర్యంలో పలువురు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. షబ్బీర్ అలీ నివాసంలో కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీల సమస్యలు పరిష్కరించాలని చున్ను పాషా ఆయన దృాఎష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ నహీం, అస్లం, సోఫీ, ఖాజా, జాకీర్, ఇర్ఫాన్, టింకు, చైతన్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయం

## కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు : జగదీశ్వర్ గౌడ్





మాదాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే పరిపాలన వ్యవస్థ పూర్తిగా మార్చి ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా ముందుకు సాగుతుందని ,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టి.ఎన్.జి.ఓ'స్' కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ంలో ఉన్న ప్రతి సమస్యను ప్రభుత్వం దృాష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపేవిధంగా కృాషి చేస్తామని తెలిపారు.

**కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు....**

మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుబాష్ చంద్రబోస్ నగర్ బిఆర్ఎస్ బస్తి అధ్యక్షులు ముక్తర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని జగదీశ్వర్ గౌడ్ ప్రారంభించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృాఎద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి పథకం రైతు భరోసా,గృాఎహలక్ష్మి, యువ వికాసం,వృాఎద్ధులకు, వికలాంగులకు చేయూత,6 గ్యారంటీ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని కాంగ్రెస్ పార్టీ అందరికీ న్యాయం చేసే పార్టీగా మీ అందరికీ తెలుసా అని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని విధాలుగా ప్రజలకు మేలు జరుగుతు ందని అన్నారు..ఈ కార్యక్రమం సీనియర్ నాయకు లు సయ్యద్ గౌస్,నియోజకవర్గ నాయకులు మహి పల్ యాదవ్,మాదాపూర్ కాంటెస్టడ కార్పొరేటర్ నగేష్ నాయక్,మునఫ ఖాన్,ఇస్మాయిల్, సాజిద్, జఫ్ఫార్,ఆనంద్ సింగ్,మహేష్,మెయిన్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నాచారం, మేజర్‌న్యూస్ : డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్‌వినగర్ కాలనీలో 27 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు దశల వారిగా డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. పనులలో అలసత్వం వహించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జివిఎం సంతోష్ , డిజిఎం సతీష్ , మేనేజర్ సందీప్, కాలనీ వాసులు నెమలి రవీకుమార్, శ్రావణ్, రవీచారి, చంద్రకాంత్, యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాసుగౌడ్, కటార్ల భాస్కర్, హమాలీ శ్రీను, కుంటి కృష్ణ , శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సత్తయ్య, అనిల్, లంబు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల కబ్జాలపై విచారణ జరపాలి

## ఆకుల సతీష్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో గత 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలన కాలంలో దాదాపు 1300 ఎకరాల ప్రభుత్వ భూమి కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి మండల పరిధిలో స్థానిక బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కార్పొరేటర్లు, కౌన్సిలర్, నాయకుల ప్రత్యక్ష పరోక్ష సహకారంతో ప్రభుత్వం భూమి కబ్జా గురైందని, ఈ కబ్జాల విలువ దాదాపు 25 వేల కోట్లు ఉంటుందని, గతంలో ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులే కబ్జాలకి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించడంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం మరొకసారి పూర్తి ఆధారాలతో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బిజెపి నాయకులతో కలిసి ఆకుల సతీష్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 19 సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూముల కబ్జాపై పూర్తి వివరాలతో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గతంలో 8-1-2024 ఫిర్యాదు చేయడం జరిగింది కానీ, ఇప్పటివరకు కూడా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూముల ఆక్రమ ణలు, కబ్జాలు, అక్రమ నిర్మాణా లపై ఉక్కు పాదం మోపుతున్న తరుణంలో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో ప్రభుత్వ భూముల కబ్జా విలువ 25 వేల



కోట్ల భారీ కుంభకోణం రెవెన్యూ విచారణకు ఆదేశించి, దోషులైన బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణ, అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, ప్రజా అవసరాలకు ఇవ్వాలని, అంతేకాకుండా ప్రభుత్వ భూముల కబ్జాలకు సహకరించిన రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, హెచ్ఎండిఏ, విద్యుత్ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములు కబ్జా చేసి చిన్నచిన్న ప్లాట్లుగా చేసి పేద ప్రజలకు అమ్మిన చోట మోటా బిఆర్ఎస్ నాయకుల/కబ్జాదారులు కొందరు పైన మాత్రమే రౌడీషీట్ ఓపెన్ చేశారు కానీ మిగతా పదిమందిపై కఠ్ణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అరుణ్ రావు, ముఖేష్, జస్వంత్, కౌశిక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన మండల అధికార సిబ్బంది





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: ఆసిఫ్‌నగర్ మండల పరిధిలోని గుడిమల్కాపూర్ గ్రామ పరిధిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలను కూల్చి వేశారు. మెహిదీపట్నం సంతోష్‌నగర్‌లోని హుడా కాలనీలో పార్కు స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాన్ని,తాళ్ళగడ్డ భగవాన్‌దాస్‌బాగ్‌లోని శ్రీకృష్ణ భవన్‌వద్ద ప్రభుత్వ బ్యాంకులోనున్న ఖాళీ స్థలంలో అక్రమంగా నిర్మించిన షెడ్డునుకూడ జె.సి.బి.తో కూల్చివేయడం జరిగిందని మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి తెలిపారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో ఆసిఫ్‌నగర్ మండల డిప్యూటీ తహసిల్దార్ జి. గంగాప్రసాద్,స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిష్టయ్యతోపాటు మండల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

## ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు మరింత క్రియాశీలకంగా వ్యవహరించనున్నట్లు ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు కుత్బుల్లాపూర్ అభివృాఎద్ధి ప్రదాత హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానందను కలిసారు. ఈ సందర్భంగా పలు శుభకార్యాలకు ఆహ్వానించి, కాలనీలలో చేపట్టవలసిన అభివృాఎద్ధి పనులపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. అలాగే నియోజకవర్గంలో నూతనంగా చేపట్టవలసిన అభివృాఎద్ధి పనులపై వ్యయ ప్రణాళికలను రూపొందించాలని అధికారులను అదేశించారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# మానవ మేధపై కృతిమ మేధ అంశంపై విజెఐఎంలో సదస్సు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆధునిక సాంకేతిక యుగంలో మానవ మేధ పై కృత్రిమ మేధ పై చెయ్యి సాధిస్తోందా అనే అంశంపై విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లో ఇండియన్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ హైదరాబాద్ రౌఖ వారి సహకారంతో సోమవారం సదస్సు నిర్వహించారు. ఈ అంశం ఐఎస్టిడి చైర్మన్ డాక్టర్ ఎస్ ఆనంద రెడ్డి మాట్లాడుతూ మానవ వనరుల రంగంలో చోటు చేసుకున్న అనేక అంశాలను విద్యార్థులు పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. కృత్రిమ మేధ అభివృద్ధి వల్ల సమాజంలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయని, దాని ప్రభావం మానవ మేధ పైన కూడా పడుతుందని తెలిపారు. కానీ మానవ మేధను ఉపయోగించకుండా సాంకేతికంగా అభివృద్ధి సాధించడం అసాధ్యమని అన్నారు. అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సిగ్నటిక్ టెక్నాలజీకి చెందిన శిరీష కొమ్మిరెడ్డి మాట్లాడుతూ సరైన ప్రణాళికతో విద్యార్థులు తాము నిర్దేశించుకున్న మార్గంలో పట్టుదలతో శ్రమిస్తే అనుకున్నది సాధించగలరని తెలిపారు. 360 డిగ్రీస్ లర్నింగ్ సొల్యూషన్స్ సీఈవో అజసే హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చే దిశగా ఎదగాలన్నారు. గ్లోచెమ్ ఇండియా ప్రైవేట్




లిమిటెడ్ కు చెందిన హరి శంకర్, చీఫ్ ఫంక్షన్ ఆఫీసర్, జోదాస్ ఎక్సపోయిమ్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన ఆనంద్ విజయ్ లు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యమంలో ప్రొఫెసర్ కృష్ణమోహన్, విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా ఆసుపత్రికి అత్యవసర వైద్య పరికరాలను అందజేసిన స్ట్రీట్ కాస్ ఫ్రాన్సీస్ సంస్థ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రికి స్ట్రీట్ కాస్ ఫ్రాన్సీస్ అనే స్వచ్ఛంధ సంస్థ రోగులకు మరింత వైద్య సేవలు అందించేందుకు కావల్సిన అత్యవసర వైద్య పరికారాలను అందజేసి మానవత్వాన్ని చాటుకుంది. సోమవారం ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.బి. నాగేందర్ ఛాంబర్‌లో ఈ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి బృందంకల్సి సుమారు ఆభయ హస్తం అందించి,తమ దాన గుణాన్ని నిరూపించుకుంది. లక్షన్నర వ్యయంగా కాగల 10 స్ట్రేచర్లు,10 వీల్ చైర్లు,6 నెబూలైజర్లను అందజేసింది. అనంతరం డా. బి. నాగేందర్ మాట్లాడుతూ ఉస్మానియా ఆసుపత్రిపట్ల ఇప్పటికే ఎన్నో స్వచ్ఛంధ సంస్థలు ముందుకువచ్చి, మానవతాధృక్పథంతో స్పందించి, రోగుల సహాయార్థం వారికి కావల్సిన వైద్య పరికరాలతో ఇతరత్రా పరికరాలు,సామాగ్రిని అందజేసి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఉస్మానియా ఆసుపత్రికి ఆపన్న హస్తం అందజేస్తున్న స్వచ్ఛంధ సంస్థలందరికి ఆసుపత్రి తరపున పేరు,పేరున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డా. బి. నాగేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్. అడ్మిన్ ఆర్.ఎం.ఓ. డా. శేషాద్రితోపాటు ఇతర ఆర్.ఎం.ఓ.లు,వైద్య సిబ్బంది,స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# హెచ్ఎంఏ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ మహారాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ కోల్డ్ స్టోరేజీతో ఒప్పందం

జసోమాజిగూడ/మేజర్ న్యూస్:3 హ్యాండిల్ ఫుడ్స్ మరియు అగ్రో ప్రొడక్ట్స్లో అగ్రగామిగా ఉన్న హెచ్ఎంఏ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్, మహారాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ కోల్డ్ స్టోరేజీతో ఒక భాగస్వామ్య సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. హలాల్ ఎముకలు లేని గేదె మాంసం ఆహార గ్రేడ్ పాలిథిన్ సంచుల్లో ప్యాక్ చేయబడింది.ఇంతకుముందు, కంపెనీ 1:10 నిష్పత్తిలో స్టాక్ స్ప్లిట్ను అమలు చేసింది, అంటే రూ. ముఖ విలువ కలిగిన ప్రతి ఈక్విటీ షేర్ యొక్క సబ్-డివిజన్/స్ప్లిట్. 10/- ఒక్కొక్కటి, రూ ముఖ విలువ కలిగిన పది ఈక్విటీ షేర్లలోకి పూర్తిగా చెల్లించబడింది. 1/- ప్రతి ఒక్కటి పూర్తిగా చెల్లించబడింది. చెప్పబడిన విభజన యొక్క రికార్డ్ తేదీ డిసెంబర్ 29, 2023.224 కోసం, కంపెనీ ఆదాయం రూ. 11,847 రూ. 566.44 , రూ. 530.95 , మరియు రూ. 381.68 మి. కంపెనీ ఆదాయం రూ. 21,455 , రూ. 1178.59 ,రూ. 1101.66 , మరియు రూ. 808.88 . ఆహార వాణిజ్య సంస్థగా పనిచేస్తుంది. ఘనీభవించిన తాజా గేదె మాంసం, తయారుచేసిన మరియు ఘనీభవించిన సహజ ఉత్పత్తులు, పండ్లు, కూరగాయలు మరియు తృణధాన్యాలతో సహ నిర్వహించబడే ఆహారం మరియు వ్యవసాయ ఉత్పత్తులను కంపెనీ అందిస్తుంది. ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు సేవలు అందిస్తోంది. కంపెనీ రోజుకు 1472 మెట్రిక్ఉ టన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. కంపెనీ యొక్క స్టేట్-ఆఫ్-మాన్యుఫ్యాక్చరింగ్ సదుపాయం ఆగ్రా, ఉన్నావ్, పంజాబ్, అలీగఢ్, మేవాట్‌ప్రభానీలోని 6 నగరాల్లో విస్తరించి ఉంది. ఇది పూర్తి ఆటోమేషన్తో తయారీ మరియు రిటైలింగ్ కోసం పూర్తిగా సమీకృత మౌలిక సదుపాయాలను కలిగి ఉంది. కంపెనీ వ్యూహాత్మకంగా తక్కువ మార్జిన్ దేశాలకు అమ్మకాలను తగ్గించి, క్రమంగా అధిక మార్జిన్ మార్కెట్ల వైపు మళ్లుతోంది.

# ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని ప్రజలనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టరు వివిధ శాఖల జిల్లా అధికారులు,మండలాల తహసిల్దార్లనుద్దేశించి మాట్లాడుతూ తమ పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని,వీటిలో ఏమాత్రం జాప్యం చేయవద్దని ఆయన ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 66 ఆర్జీలు వచ్చాయని,వాటిలో 24 గృహ నిర్మాణంకు,44 ఇతర శాఖలకు సంబంధించినవి వచ్చినట్లు కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు ఎన్.మధుసూదన్,జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి,ఆర్డీవోలు ఎం. సూర్యప్రకాష్, రవికుమార్‌తోపాటు జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియేట్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇంటర్మీడియేట్ పరీక్షలను ప్రశాంతంగా ,సజావుగా నిర్వహించేందుకు అన్ని శాకల అధికారులు సమన్వయంతో పనిచేయాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టరు ఎన్. మధుసూదన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియేట్ పరీఓల నిర్వహణ ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖాధికారి,వైద్య,పోలీస్, జల మండలి,విద్యుత్, ఆర్టీసి,పోస్టల్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మధుసూదన్ మాట్లాడుతూ ఫిబ్రవరి,28వ తేదినుంచి మార్చి,19వ తేది వరకు జరిగే ఇంటర్మీడియేట్ పరీక్షలు జిల్లాలో మొత్తం 242 కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో సుమారు 1లక్ష74వేల 368 మంది విద్యార్థులు ఇంటర్మీడియేట్ పరీక్షకు హాజరు అవుతున్నారని,ఈ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటలనుంచి మధ్యాహ్నం 12.00 గంటలవరకు నిర్వహించబడుతుందన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను ఉదయం 8.30 గంటలకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతున్నందువల్ల,విద్యార్థులుకూడా 8.30 గంటలకే చేరుకోవాలన్నారు. విద్యార్థులందరు పరీక్ష కేంద్రానికూ ఏలాంటి క్యాలిక్యులేటర్లు,సెల్‌ఫోన్లు,పెన్ డ్రైవ్‌లు,ఏలక్ట్రానిక్ వాచీలు తదితర ఏలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ షాపులను మూసివేసి,144 సెక్షన్‌ను విధించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్.



ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటిని ఆదేశించారు. పరీక్ష సమయంలో విద్యుత్‌కు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీటిని అందుబాటులో ఉండేలా చూడాలని జల మండలి అధికారులను సూచించారు. పోలీస్,రెవెన్యూ,ఆర్టీసి,పోస్టల్,విద్యుత్,జలమండలి,వైద్య,విద్యా శాఖలు తమ వంతు పూర్తి సహకారాన్ని అందించాలన్నారు. ఈ సమావేశంలో డి.సి.పి. బాబూరావు, జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖాధికారి వడ్డెన్న, జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటితోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఓకే ప్లే ఇండియా లిమిటెడ్ బోర్డ్ 1:10 స్టాక్ స్ప్లిట్ని ఆమోదించింది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్లాస్టిక్ మౌల్డెడ్ ఫర్నిచర్, అవుట్డోర్ ప్లే ఎక్విప్మెంట్, పాయింట్ ఆఫ్ పర్చేజ్ ఉత్పత్తులు, ఆటోమోటివ్ కాంపోనెంట్స్ మరియు ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తిలో నిమగ్నమై ఉన్న ప్రముఖ ప్లేయర్ ఓకే ప్లే ఇండియా లిమిటెడ్ తన బోర్డు ఉప-విభజన/విభజనను ఆమోదించినట్లు ప్రకటించింది. కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లు 1:10 నిష్పత్తిలో, అనగా రూ. నామమాత్ర/ముఖ విలువలో ప్రతి 1 ఈక్విటీ షేర్ యొక్క విభజన. రూ. నామమాత్రం/ముఖ విలువ కలిగిన 10 ఈక్విటీ షేర్లలోకి ఒక్కొక్కటి 10. 1ప్రతి, వాటాదారుల ఆమోదానికి లోబడి మరియు అవసరం కావచ్చు.ఇంతకుముందు, కంపెనీ ఇటీవలే తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జర్మనీలోని గ్రూప్ అనుబంధ సంస్థ ఫిల్టర్ ప్రైవేట్ లిమిటెడ్ తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. దాని విప్లవాత్మక కొత్త ఉత్పత్తిని ప్రోత్సహించడానికి, పంపిణీ చేయడానికి, సరఫరా చేయడానికి, ఇన్స్టాల్ చేయడానికి మరియు సేవ చేయడానికి దాని ఏకైక మరియు ప్రత్యేకమైన పంపిణీదారుగా- . ప్యూర్ ఎయిర్. డస్ట్ పార్టికల్ ఫిల్టర్ రూఫ్ బాక్స్- ప్రాణాపాయకరమైన, ప్రమాదకరమైన వాయు కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి రూపొందించబడింది. అనేది 4.8 బిలియన్ యూరోల జర్మన్ 80కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది మరియు గత 18 సంవత్సరాల నుండి భారతదేశంలో ఉంది. వారి అధునాతన వడపోత పద్ధతులు మరియు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, పరిసర గాలి నుండి పి.ఎం 2.5 మరియు పి.ఎం. 10తో సహా ప్రమాదకర సూక్ష్మ ధూళి కణాలను సమర్థవంతంగా సంగ్రహించడం ద్వారా చక్కటి ధూళి కాలుష్యాన్ని ఎదుర్కోవడంలో నమ్మదగిన మరియు శక్తివంతమైన ఉత్పత్తిని అభివృద్ధి చేసింది. అదే విజయవంతంగా ఉత్పత్తి చేయబడింది మరియు పరీక్షించబడింది. ఉత్పత్తి వాహనాలపై అలాగే నిశ్చల ప్రదేశాలపై అమర్చబడేలా రూపొందించబడింది.ఒప్పందంపై వ్యాఖ్యానిస్తూ, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాజన్ హండా ఇలా అన్నారు: వాయు వడపోత పరిష్కారాల రంగంలో ప్రముఖ గ్లోబల్ లీడర్ మరియు గుర్తింపు పొందిన అథారిటీ అయిన తో మా ఏర్పాటును ప్రకటించినందుకు మేము చాలా సంతోషిస్తున్నాము. ఈ ఒప్పందం భారతదేశంలో వాయు కాలుష్యాన్ని పరిష్కరించడానికి ఒక పరివర్తన నివారణగా ఉండగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నందున కంపెనీకి మాత్రమే కాకుండా దేశానికి కూడా ముఖ్యమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది. వాయు కాలుష్యం ప్రజారోగ్యం మరియు పర్యావరణంపై గణనీయమైన హానికరమైన పరిణామాలను కలిగిస్తుంది. పర్టిక్యులేట్ మ్యాటర్ యొక్క చక్కగా నమోదు చేయబడిన ప్రతికూల ప్రభావాలు శ్వాసకోశ వ్యవస్థలు, హృదయనాళ ఆరోగ్యం మరియు మొత్తం జీవన నాణ్యతపై హానికరమైన ప్రభావాలను కలిగి ఉంటాయి. అంతేకాకుండా, ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ యొక్క ఎలివేటెడ్ స్థాయిలు యువత మరియు భవిష్యత్తు తరాలకు తీవ్రమైన ముప్పును కలిగిస్తాయి, తక్షణ మరియు వ్యూహాత్మక ప్రతిస్పందన అవసరం. అదనంగా, డాల్బర్గ్ అడ్వైజర్స్, బ్లూ స్కై అనలిటిక్స్ మరియు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రచురించిన నివేదిక ప్రకారం, భారతీయ వ్యాపారాలు రూ. వాయు కాలుష్య ప్రభావాలను అరికట్టడానికి ప్రభుత్వం నిర్మాణ మరియు తయారీ కార్యకలాపాలపై ఆంక్షలు విధించడం వల్ల ఏటా 7 లక్షల కోట్లు.

## ట్రెసా రాష్ట్ర డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ట్రెసా రాష్ట్ర సంఘంకు సంబంధించిన నూతన సంవత్సర డైరీని సోమవారం హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ప్రత్యేకంగా ట్రెసా జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ యూనస్ సమక్షంలో నూతన సంవత్సర డైరీని లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రెసా హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ యూనస్,కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు ఆజయ్‌కుమార్, తహసిల్దార్ ఎం.నర్సయ్య, డేవిడ్,నిశికాంత్,రహీద్, సయ్యద్ హాజీ,మహ్మద్ యాసీన్,వీరా బాబు,నసీర్,సయ్యద్ సలీమ్,సంపత్,మంజులా, ఫర్హామహ్మద్ ఆజం, బాసిత్‌తోపాటు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం సీనియర్ నాయకురాలు శోభ పాండేను సత్కరించిన మహిళా నాయకురాళ్లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర సీనియర్ నాయకురాలు శోభ పాండేను జియాగూడకు చెందిన పలువురు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు శాలువాకప్పి ఆమెను ఘనంగా సత్కరించారు. అనంతరం శోభ పాండే మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఏన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో మహిళా ఓటర్లను చైతన్యపరిచి,కాంగ్రెస్ పార్టీకే ఓటువేసేవిధంగా మహిళా నాయకురాళ్ళు అందరు తమవంతు పూర్తిగా కృషి చేయాలని ఆమె కోరారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అభినందనీయం

### మూడే రవి నాయక్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖ, అసిస్టెంట్ ఇంజనీర్, పెరుమాళ్ల వెంకటలక్ష్మి ఒక పేద విద్యార్థికి ఆర్థిక సహాయాన్ని అందించడం అభినందనీయమని, ఇలాగే మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి, ఆర్థికంగా స్తోమత లేని మధ్యలోనే విద్యను ఆపేస్తున్న విద్యార్థులను ఆదుకోవాలని మూడే రవి నాయక్ కోరారు. సోమవారం హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో విద్యుత్ శాఖ, అసిస్టెంట్ ఇంజనీర్, పెరుమాళ్ల వెంకటలక్ష్మి సహకారంతో బీటెక్ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లి టి.జయ నాగలక్ష్మి మాట్లాడుతూ కుటుంబ పెద్ద లేక, ప్రైవేట్ టీచర్ గా పనిచేస్తూ నా కుమార్తె టి.మైత్రేయి బి.టెక్ ఏరోనాటికల్ ఇంజనీర్ చెన్నైలో చదివిస్తున్నాను. తను థర్డ్ ఇయర్ సెమిస్టర్ ఫీ కట్టడానికి ఎంతో ఇబ్బంది పడుతున్నాను. మా ఆర్థిక పరిస్థితిని ట్రస్ట్ వారి దృాఎష్టికి తీసుకురావడంతో వారు స్పందించి ఈ రోజు మాకు 10,000 చెక్కు రూపంలో ఆర్థిక సహాయాన్ని అందించారని తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వారికి, దాత వెంకట లక్ష్మిలకు ప్రత్యేక కృా ఎతజ్ఞతలు తెలియజేశారు.

## స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### కార్పొరేటర్ కొలుకుల జగన్



కొంపల్లి మేజర్ న్యూస్ : జగద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 53వ బ్రహ్మోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. సోమవారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 53వ బ్రహ్మోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్న జాతర మహోత్సవ వాల్ పోస్టర్ను డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ నుండి మూడు రోజులపాటు జరగనున్న బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో కృష్ణమా చార్యులు ఆలయ కమిటీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక ఎస్సై రంజిత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు రేగురి ప్రవీణ్ కుమార్ గుప్తా, పాపిరెడ్డి, సమ్మయ్య యాదవ్, రాము పంతులు, వెంకటేష్, రషీద్, శేశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి–కలెక్టరు అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి,రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లాలో పాల్గొనే కార్యక్రమాలను జిల్లా అధికారులందరు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. మంత్రి పాల్గొనే కార్యక్రమాలకు ఏలాంట లోపాలు లేకుండా ఎంతో పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు.

## బల్దియా–జలమండలి అధికారులతో కార్వాన్ నియోజకవర్గంలో పర్యటించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ సోమవారం బల్దియా డిప్యూటీ కమీషనర్ శశి రేఖా,సి.ఈ.,ఎస్.ఈ.,ఏంటామాలాజిస్ట్ డా. రాంబాబు,ఏ.ఎం.హెచ్.ఓ. సానిటేషన డా. అనురాధ,ఈ.ఈ. ,డి.ఈ.ఈ.,ఏ.ఈ.లు, మెయింటెనెన్స్,ఈ.ఈ.,డిప్యూటీ ఏలక్ట్రికల్,జల మండలి,జి.ఎం.,డి.జి.ఎం.,మేనేజర్ లతోకల్సి నానల్‌నగర్,టోలిచౌకి డివిజన్,గోల్కొండ,కార్వాన్,లంగర్‌హౌజ్ డివిజన్‌లోని హాకీంపేట్ ప్రభుత్వ పాఠశాలనుంచి ఉర్దు మీడియం జియా స్కూల్,విరాసత్ నగర్,బాల్‌రెడ్డినగర్,మిలటరి క్వార్టర్స్,షాతం తలాబ్,ఎం.డి.లైన్స్ తదితర ప్రాంతాల్లో కార్వాన్ ఏమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన బాల్కాపూర్ నాలా, పనులను సి.సి.రోడ్డు,పైప్‌లైన్,క్యాచ్‌పీట్స్,డెబ్రీస్ అండ్ గార్బెజ్,ఫాగింగ్ మిషిన్, ఎల్.ఈ.డి. లైట్స్ తదితర పెండింగ్ పనులను సకాలంలో పూర్తిగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నసీరుద్దీన్,హారూన్ ఫర్హాన్,అమీరుద్దీన్‌తోపాటు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని, స్థానికంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృా ఎష్టికి తీసుకువస్తే, సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీలకు చెందిన ప్రజలు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిస్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మహిళా విభాగం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మహిళల అభ్యున్నతి, సాధికారత, వారి గౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో గత ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, అభివృాఎద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని ఎమ్మెల్యే వివేకానంద పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 – గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ కస్తూరి బాలరాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, మంజుల, కుర్షిదా బేగం, మామి, ఊర్మిళ, దుర్గ, రమ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థి లక్ష్య సాధనతో కష్టపడి చదవాలి

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధనతో కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద పేర్కొన్నారు. సోమవారం 132 జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ విమానపురి కాలనీలోని ది మాస్టర్ మైండ్ స్కూల్ రెండవ బ్లాక్ ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదివినట్లయితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్, అజీష్, కుంట వేణు, కస్తూరి బాల్ రాజ్, నార్ల కంటి శ్యామ్, బలరాం, సమ్మయ్య నేత, సిద్ధిక్, నదీమ్ రాయ్, స్కూల్ చైర్మన్ రాజు, డైరెక్టర్లు యాదగిరి, జగత్, పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ శాసన మండలి చైర్మన్ కె.స్వామిగౌడ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ మ్యూచువల్లీ హౌసింగ్ కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు,మాజీ శాసన మండలి చైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్,టి.ఎన్.జి.వోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ మ్యూచువల్లీ హౌసింగ్ కో–ఆపరేటివ్ సొసైటీ కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్),టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్‌లు మర్యాద పూర్వకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డినికల్సి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీకి ప్రత్యేకంగా రూ. 20కోట్లు మంజూరు చేయాలని, సొసైటీ రెండో ఫేస్ రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇవ్వాలని అధ్యక్షులు స్వామిగౌడ్ ప్రత్యేకంగా సి.ఎం. రేవంత్‌రెడ్డికి విన్నవించారు. అందుకు సి.ఎం. రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి,అతి త్వరలో అన్ని సమస్యలను పరిష్కరింపజేస్తామని తగిన హామీ ఇచ్చినట్లు స్వామిగౌడ్ తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కౌన్సిలర్ శంభీపుర్ క్రిష్ణ పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపేట్ లోని సాయి బాలాజీ ఎన్ క్లేవ్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపుర్ క్రిష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. కాలనీ సభ్యులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ సభ్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### కుల గణన కేసుపై సుప్రీంకోర్టు ఆదేశాలు రెండు వారాలు వాయిదా

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కుల గణన ప్రజా ప్రయోజనం వాజ్యం కేసుపై సుప్రీంకోర్టులో సోమవారం వాదనలు జరిగాయని ఓబీసీ కులాల పరిరక్షణ ఫోరం జాతీయాధ్యక్షులు ఆళ్ళ రామకృష్ణ తెలిపారు. మొదటి పిటిషనర్ అయిన తన తరవున ప్రఖ్యాత న్యాయ కోవిదులు కేఎస్ చౌహన్, మరియు ఆర్ కృష్ణయ్య ,కరుణానిధి తరవున ప్రముఖ న్యాయవాదులు ఎం ఎన్ రావు, ఎం డి ఎన్ రావు మరియు మహేశా చారులు హాజరయ్యారు. ఈ కేసు పై 2020 నుండి వాదనలు జరుగుతున్నాయనీ తెలిపారు
పిటిషన్ల తరవున న్యాయవాదులు తీర్పు కోసం ఒత్తిడి చేశారు. కానీ కేంద్రం తరవున హాజరైన ముగ్గురు అడిషనల్ సోలిటరీ జనరల్ మరియు పలువురు న్యాయవాదులు ఆర్ కృష్ణయ్య 3 సంవత్సరాలకు క్రితం వేసిన పిటిషన్ పై కౌంటర్ వేయడానికి ఇప్పుడు రెండు వారాల సమయం అడిగారు. దీనిపై తదుపరి వాయిదా లో పూర్తి సమాచారం ఇవ్వాలని కోరారు.మరింత సమయం ఇవ్వడం కుదరదని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ న్యాయమూర్తులు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించారనీ ఆళ్ల రామకృష్ణ పేర్కొన్నారు.

## 'రాహుల్ జోడోయాత్ర' కవితలకు ఆహ్వానం

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రాహుల్ జోడోయాత్ర–పై స్పందనలను కవులు కవయిత్రులు తమ కవితలను 8790874028 నెంబర్‌కు షేర్ చేయాలని కామనడయాస్ అధ్యక్షుడు తంగెళ్ళపల్లి ఓ ప్రకటనలో తెలిపారు.విజేతలైన ముగ్గురు కవులకు బహుమతులు ,సర్టిఫికేట్స్ ప్రదానం చేస్తామని తెలిపారు.

## ఎన్‌హెచ్‌ఆర్ఎస్ జేసీ తెలంగాణ వైస్ చైర్మన్‌గా శంకరోల్ల సురేష్ ముదిరాజ్




జాతీయ మానవ హక్కులు సామాజిక న్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ గా మక్త మహబూబ్ పేట కు చెందిన శంకరోల్ల సురేష్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో ఎన్ హెచ్ ఆర్ఎస్ జెసి అధ్యక్షులు బి సర్వేందర్ బాబు నియామక పత్రాన్ని సురేష్ ముదిరాజ్ కు అందించారు ఈ సందర్భంగా సురేష్ ముదిరాజ్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని అలాగే మానవ హక్కుల సాధనకి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మానవ హక్కులు సామాజిక న్యాయ సంఘం ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తుందని ఎప్పటికప్పుడు మానవ హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తన మీద నమ్మకం ఉంచి తనకు పదవి ఇచ్చినందుకు జాతీయ అధ్యక్షులు మరియు రాష్ట్ర అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు



చిలుకానగర్ వీర్రబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఈనెల11నప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని దేవస్థానం కమిటీసభ్యులు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో అంబటి జగదీష్ ముదిరాజ్, గజ్జెల సత్యరాజ్ గౌడ్, వీర్రబ్రహ్మేంద్రస్వామి కమిటీ అధ్యక్షులు బత్తోజు సోమ నరసింహ చారి, ప్రధానకార్యదర్శి కొత్తోజు పరిపూర్ణాచారి, కోశాధికారి నీలకంఠం చారి, జాయింట్ సెక్రెటరీ చింతపట్ల బ్రహ్మచారి, కమిటీ ప్రధాన సలహాదారులు కనపర్తి రామ రత్నం చారి, శశిధర్ శిల్పి, కంచోజు సుదర్శన్ చారి, ఆలయ కమిటీ సభ్యులు పోలోజు ధనుంజయ చారి, గొల్లపల్లి సత్యనారాయణ, గంధాల భీష్మచారి, శివకోటి శ్రీధర్, పబ్బోజు పాండు చారి , రమంచెర్ల బలరాం, ఎక్కలదేవి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లీలోని ఓం జెండా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అస్దిక మండి, రెస్టారెంట్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్యతమైన ఆహారని ప్రజలకు అందించి వారి మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, భారత్ కుమార్, గోపాల్ రెడ్డి, మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు శివనూరి మల్లేష్, మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, స్థానిక నాయకులు, యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆటోనగర్‌లో లారీ ఓనర్స్, మెకానిక్ టెక్నికల్ వర్కర్స్ యూనియన్ సదస్సు

### కార్మికులు సకాలంలో హాజరుకావాలన్న కీసరి నర్సిరెడ్డి, ఎండి సలావుద్దీన్, నందగిరి ఆంజనేయులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఈనెల 6వ తేదీ మంగళవారం ఆటోనగర్‌లో లారీ ఓనర్స్ సంక్షేమ సంఘం, ఆటోనగర్ మెకానిక్ అండ్ టెక్నికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, ఆటోనగర్ మెకానికల్ టెక్నికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నందగిరి ఆంజనేయులు, లారీ ఓనర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండి సలావుద్దిన్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం రోజు ఉదయం 10 గంటలకు జరుగనున్న సదస్సుకు సంబందించిన కరపత్రాలను సిఐటియు, ఆటోనగర్ కార్మిక నాయకులు సోమవారం ఆటోనగర్‌లో పంపిణీ చేశారు.



రైల్వే బోర్డు మెంబర్ గా నియమితులైన ఎం లక్ష్మణ్ గౌడ్, కొమ్ము నర్సింగరావు, డి నాదం ల ను సోమవారం మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎనుముల మహేష్ కుమార్ , ప్రధాన కార్యదర్శి గోవు రాజేశ్వర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ మీడియా సెల్ కన్వీనర్ తాళ్ల ఆనంద్ గౌడ్ సూరజ్ సహదేవ్ గౌడ్, వి రాంబాబు శివరాజ్ నవ్వ నర్సింగ్ రవికుమార్ తదితరులు